17వ
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
ఆదివారం,4 ఫిబ్రవరి 2024


# టిక్కెట్ తీసుకున్నా..వంద చెల్లించాల్సిందే



- కేశఖండనశాలలో డబ్బుల డిమాండ్‌పై భక్తులు ఆవేదన
- సిసి కెమెరాలున్నా...పట్టించుకోని దేవస్థానం అధికారులు..- భక్తుల విన్నపాలు, ఫిర్యాదులు బుట్టదాఖలు

**అన్నవరం, మేజర్ న్యూస్ :** దేవునిపై భక్తితో దేవాలయాలకు వస్తున్న భక్తులకు..కొన్ని దేవాలయాలలో సిబ్బంది తీరు ఆవేదన మిగులుస్తోంది. డిమాండ్ చేసి మరీ డబ్బులు వసూలు చేస్తున్న కొందరి వ్యవహారశైలితో భక్తులు ఖంగుతింటున్నారు. దేవునిపై భక్తితో దేవాలయానికి వస్తే ఇదేం తీరంటూ మండిపడుతున్నారు. దేవాలయాలకి రావాలంటే భక్తి కాదు, డబ్బులు ఉండాలన్న చందంగా కొన్ని దేవాలయాల వద్ద పరిస్థితులు నెలకొన్నాయంటూ విమర్శిస్తున్నారు.కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధికి వచ్చి స్వామివారిపై ఎంతో భక్తి శ్రద్ధలతో స్వామివారికి తలనీలాలు సమర్పించుకొనుటకు కేశఖండనశాలకు వెళ్లి దేవస్థానంకు తలనీలాల సమర్పించుకొనుటకు 40 రూపాయలు చెల్లించి టికెట్ తీసుకుని కేశఖండశాలకు వెళ్ళగా అక్కడ నాయి బ్రాహ్మణులు తల నీలాల అనంతరం వంద రూపాయలు ఇమ్మని డిమాండ్ చేస్తున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవస్థానంలో కేశఖండనశాలలో సీసీ కెమెరాలు ముందు ఇంత దారుణం జరుగుతున్నా దేవస్థానం అధికారులు పట్టించుకోకపోవడం పట్ల మండిపడుతున్నారు. తలనీలాలు సమర్పించుకోవడానికి స్వామి సన్నిధికి వస్తే తలనీలాలతోపాటు మా జేబులు కూడా గుల్ల చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు, వినతులు చేస్తున్నా పట్టించుకోకపోతుండటం పట్ల మండిపడుతున్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం




- పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి
- ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ పృధ్వీరాజ్ మాసపు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం, జీవశాస్త్ర విభాగం మరియు కాకినాడ మెడికవర్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధి దరి చేరకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల క్యాంపస్ ఇంచార్జ్ ఎన్ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మెడికవర్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ , రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ పృధ్వీరాజ్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, ఆరోగ్యవంతమైన యువత వలన ఆరోగ్యభారత నిర్మాణం జరుగుతుందని అన్నారు. హానికారక పదార్థాలకు దూరంగా ఉంటూ, ఆరోగ్యక రమైన ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. "పొగాకు ఉత్పత్తులైన సిగరెట్లు ,ఖైని, గుట్కా వంటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని అన్నారు. ఒత్తిడికి దూరంగా ఉంటూ, తగు ఆహార నియమాలు పాటిస్తూ జాగ్రత్త పడాలని అన్నారు. క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడానికి ఉపయోగపడే పరీక్షలను, రాకుండా జాగ్రత్త పడే వ్యాక్సిన్ లను గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం బయోసైన్స్ విద్యార్థులు రూపొందించిన ప్రాజెక్టులను తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, పిపిటి,పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల విజేతలకు ప్రశంసా పత్రాలను మరియు జ్ఞాపికలను అందించారు. క్యాంపస్ ఇంచార్జ్ ఎన్ మూర్తి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఈ అంశంపై తోటి యువతకు, ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ నాయుడు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, ఎల్ దివాకర రావు జీవశాస్త్ర శాఖధిపతి డాక్టర్ బి.శ్రీను, వి అనిల్ , డి మాధవి రత్నప్రియ, శ్రీనిహారిక , హర్షిత , కె జి యల్ సుభాషిని మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు జి శివకుమార్ , లక్ష్మణ్ మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో 27 బృందాలు విజేతలుగా నిలిచారు

- ఆడుదాం ఆంధ్రాలో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ విజేతలే
- కలెక్టర్ కే. మాధవీలత, జేసీ ఎన్.తేజ్ భరత్

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతంలో నైపుణ్యం కలిగిన యువ క్రీడాకారులను గుర్తించి ప్రోత్సాహం అందించడం నిజంగా ఒక సువర్ణ అవకాశం అని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. శనివారం ఉదయం స్థానిక ఆర్ట్స్ కళాశాల నందు నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా జిల్లా స్థాయి క్రీడా సంబరాల ముగింపు వేడుకలలో ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సంధర్భంగా కలెక్టర్ డా కె.మాధవీలత మాట్లాడుతూ, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సాహం అందించే ప్రయత్నం నిజంగా ఒక సువర్ణ అవకాశం అని, ఈ క్రీడల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరూ విజేతే లేనని పేర్కొన్నారు. డిసెంబర్ 26 న ఇదే ఆర్ట్స్ కళాశాల లో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలకు శ్రీకారం చుట్టామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా క్రీడలు నిర్వహించడంలో ముఖ్యంగా రెండు అంశాలు గమనించాల్సి ఉందన్నారు. ఒకటి రాష్ట్రంలోని యువతకి క్రీడల్లో ఉన్న ప్రతిభ గుర్తించడం ఒకటైతే, పిల్ల ల్లో శారీరక దారుఢ్యం పెంచుకుని ఆరోగ్యవంతంగా ఉండడం కూడా మరొక కారణం అన్నారు. గ్రామీణ ప్రాంతాలలోని యువత వారి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా ప్రభుత్వమే ఈ ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించిందని ఆమె అన్నారు.యువతీ యువకులు క్రీడలను దైయన ఒదిక దిన చర్యలలో భాగంగా మార్చుకోవాలని, ఆమేరకు తల్లితం డ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సాహం ఇవ్వాలని ఆమె కోరారు. భవిష్య త్తులో గ్రామీణ ప్రాంతాల్లోని మహిళ క్రీడాకార్లకు ప్రత్యేకంగా క్రీడలు నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు.ఈ అవకాశాన్ని గ్రామీణ ప్రాంతాల్లోని యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవడం జరిగిందన్నారు. ఇదే క్రీడా స్ఫూర్తి తో విశాఖపట్నంలో ఫిబ్రవరి 9 నుంచి 13 వరకూ జరిగే



పోటీల్లో పాల్గొని, జిల్లాకు పతకాలు సాధించి పెట్టాలని ఆమె కోరారు.. క్రీడల్లో పాల్గొని వారికి ఖర్చులను ప్రభుత్వమే భరిస్తూ వారికి అన్ని విధాల సహాయ సహకా రాలు అందిస్తామన్నారు. పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులు కు ప్రభుత్వం ప్రకటించిన నగదు పురస్కారం నేరుగా వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తున్నట్లు తెలిపారు. క్రీడలు నిర్వహించడం లో జాయింట్ కలెక్టర్, స్పోర్ట్స్ అధికారులు, ఇతర సమన్వయ కమిటీ అధి కారుల భాగస్వామ్యం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరినీ పేరు పేరునా అభినందిం చడం జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ, భారత దేశ చరిత్రలో గ్రామీణ స్థాయి నుంచి క్రీడా పోటీలను నిర్వహించడం ఇదే ప్రథమం అన్నారు. ఈ క్రీడలను ఇంత భారీ ఎత్తున నిర్వహించడం, విజయవంతంగా పూర్తి చెయ్యడం లో కలెక్టర్ దిశా నిర్దేశనం, అధికారుల భాగస్వామ్యం అభినందనీయం అన్నారు. యువత లోఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం చెయ్యడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి జిల్లా ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి లో విజేతలు గా నిలిచిన వారికి ఉజ్వల భవిష్యత్తు తేజ్ భరత్ స్పష్టం చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి నందు వందశాతం ప్రసవాలకు కృషి

- జి.జి.హెచ్. సూపరింటెండెంట్ డా.జి.సూర్యకుమారి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో వందశాతం ప్రసవాలు జిల్లా వైద్య శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆసుపత్రిలోనే బిడ్డకు జన్మనిచ్చేలా కృషి చేయడం జరుగుతుందని, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ డా. జి.సూర్యకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శనివారం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ గత నెలలో ఆసుపత్రి నందు 75 ప్రసవాలు చేయడం జరిగిందని, త్వరలో 150 ప్రసవాలు ప్రభుత్వాసుపత్రిలోనే నిర్వహించే విధంగా ఎఎన్ఎం, ఆశా కార్యకర్తలకు సూచించడం జరిగిందని, ఆమె తెలిపారు. ప్రభుత్వాసుపత్రిలో అందుబాటులో ఇద్దరు గైనకాలజిస్ట్‌ల పర్యవేక్షణలో ప్రసవాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రసవించిన బాలింతలకు ఆసరా ద్వారా రూ.5వేలు వారి అకౌంటులో జమ చేయడం జరుగుతుందని, అలాగే జెఎస్‌వై ద్వారా రూ.700/-లు ఇవ్వడం జరుగుతుందని, జెఎస్ఎస్‌కె పథకం ద్వారా డైట్ ఇవ్వడం జరుగుతుందని, దీనితో పాటు ట్రాన్‌పోర్ట్ సదుపాయం కూడా బాలింతలకు ఏర్పాటు చేయడం జరుగుతుందని, కావున ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాలకు ప్రజలు ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలని ఆమె సూచించారు.ప్రభుత్వాసుపత్రిలో నిరంతరం వైద్యుల పర్యవేక్షణలో బాలింతలకు, గర్భిణీలకు వైద్య సేవలు అందజేయడంతో పాటు ఆరోగ్యశ్రీలో భాగంగా పుట్టిన పిల్లలకు చెవి వినికిడి సమస్య ఏమైనా ఉంటే వెంటనే గుర్తించి తదనుగుణంగా వైద్య సేవలు అందించడం జరుగుతుందని, దీనితో పాటు థైరాయిడ్ పరీక్షలు, అల్ట్రా సౌండ్ స్కానింగ్ ప్రజలకు అందుబాటులో ఉంచడం జరుగుతుందని, కావున ఈ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు సూర్యకుమారి సూచించారు. అనంతరం ఆసుపత్రిలోని పలు విభాగాలను ఆమె పరిశీలించి, సిబ్బందికి తదనుగుణంగా సూచనలు జారీ చేశారు. అలాగే పేషెంట్‌ల పట్ల వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సీనియర్ ఫార్మసిస్ట్ సిహెచ్.కమల కుమారి తదితరులు ఉన్నారు.

### గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యం



**కాకినాడ క్రైం, మేజర్ న్యూస్ :** కాకినాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో, శనివారం సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో బాల త్రిపుర సుందరీ దేవి అమ్మవారి దేవాలయం ఎదురుగా ఉన్న పిండాలచెరువులో సుమారు 35 నుండి 40 సంవత్సరాలు వయసు కలిగిన గుర్తుతెలియని మహిళ మృతదేహం లభించింది. ఆమె శరీరంపై ఆకుపచ్చ రంగు చీర, ఎరుపు రంగు జాకెట్ మాత్రమే ఉన్నాయి. ఆమె యొక్క ముఖం చేపలు కొరకడం వల్ల కొద్దిగా పాడైపోయి ఉన్నదని, మృతదేహం స్థితిని బట్టి 24 నుండి 48 గంటల ముందు చనిపోయి ఉండవచ్చునని కాకినాడ టు టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ తెలియజేశారు.వయసు సుమారు 35 నుండి 40 సంవత్సరాలు ఉంటుందని, తెలుపు రంగు మేనిఛాయ కలిగి వుందని, ఎత్తు సుమారు 5 అడుగులు ఉంటుందని, కుడి చేతికి ఎరుపు రంగు మట్టి గాజు ఒకటి ఉందని, ఆకుపచ్చ చీర, ఎరుపు రంగు జాకెట్టు వేసుకుని ఉందన్నారు. ఈమె యొక్క ఆచూకీ ఎవరికైనా తెలిసినచో 9440796541, 9701626505 నెంబర్లకు ఫోన్ ద్వారా తెలియపరచవలసిందిగా కాకినాడ టు టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కోరారు.

## సాగునీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి



- ప్రణాళిక బద్ధంగా రబీ సీజన్ సాగునీరు పంపిణీ
- జేసీ ప్రవీణ్ ఆదిత్య

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** జిల్లాలోని నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ రబీ సీజన్‌లో రైతులకు ప్రణాళిక ప్రకారం సాగునీరు అందించాలని కాకినాడ జాయింట్ కలెక్టర్ సీవీ ప్రవీణ్ ఆదిత్య అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో రబీ సీజన్‌లో సాగునీరు పంపిణీ ఇతర అంశాలపై జాయింట్ కలెక్టర్ సీ.వీ. ప్రవీణ్ ఆదిత్య.. ఇరిగేషన్, వ్యవసాయ, డ్రైయిన్స్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కాకినాడ జిల్లాలో గోదావరి ఆయకట్టు, ఏలేరు ఆయకట్టు, పంపా రిజర్వాయర్ కింద సాగుతున్న పంటల వివరాలు, సాగునీటి లభ్యత, కాలువల పరిస్థితులపై జేసీ ఈ సందర్భంగా అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జేసీ ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ ఇరిగేషన్, వ్యవసాయ అధికారుల ప్రణాళిక ప్రకారం రబీ సీజన్ లో రైతులకు సాగునీరు అందించాలన్నారు. ఇందుకు ఇరిగేషన్, వ్యవసాయ, డ్రైయిన్స్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో నూరు శాతం వరి నాట్లు ప్రక్రియ పూర్తయిందని, గోదావరి ఆయకట్టు కింద 1.35 లక్షల ఎకరాలు, ఏలేరు ఆయకట్టు కింద 53వేల ఎకరాలు, పంపా రిజర్వాయర్ కింద సుమారుగా 10 వేల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేస్తున్నట్లు జేసీ వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 85 శాతం ఈ -క్రాప్ బుకింగ్ పూర్తయిందని మిగిలిన రైతుల నుంచి కూడా ఈ-క్రాప్ బుకింగ్ వివరాల సేకరణ త్వరితగతిన పూర్తి చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు కాలువలపై పర్యవేక్షణ చేయాలని జేసీ సూచించారు. సమావేశంలో ధవలేశ్వరం నీటిపారుదల శాఖ ఎస్ఈ జి.శ్రీనివాసరావు, పెద్దాపురం ఈఈ డి.రాంగోపాల్, రామచంద్రపురం ఈఈ వీ.రామకృష్ణ, ఇన్చార్జి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బీ.వీ.ఎస్. హరి, డ్రైయిన్స్ ఈఈ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నువ్వు దేనికి సిద్ధం జగన్ రెడ్డి..?

- అన్ని రకాలుగా నిన్ను ఎదుర్కొనడానికి మేము దేనికైనా సంసిద్ధం జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ 95% మేనిఫెస్టో అమలు చేశానని గొప్పలు చెప్పుకుంటున్న ఈ ప్రభుత్వం ఈ ముఖ్యమంత్రి ఒక్క హామీ అయినా సంపూర్ణంగా అమలు చేశారా అని ప్రశ్నించారు. వీటన్నిటిపై రేపు ప్రజల్లో తిరుగుతూ వివరాలు తెలియజేస్తానని అన్నారు. టిడిపి సూపర్ సిక్స్ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగిందని అపూర్వ ఆదరణ లభించిందని మరికొన్ని పథకాలతో తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టో మరొక వారం రోజుల్లో రాబోతుందని అన్నారు. జగన్మోహన్ రెడ్డి కొన్ని వందల కోట్ల రూపాయలతో ఎక్కడబడితే అక్కడ సిద్ధం పోస్టర్లు పెట్టడం జరిగిందని దీనికి నువ్వు సిద్ధమని ప్రశ్నిస్తున్నాను అన్నారు. సంపూర్ణ మద్యని సేదం చేస్తానని మాయమాటలు చెప్పి మద్యం ద్వారా తాడేపల్లి ప్యాలస్ కి ధన ప్రవాహం చేస్తున్నావని సిద్ధమా, నీకు ఎదురొస్తున్న అనేకమంది ప్రజాస్వామ్యవాదులను ఇబ్బందులు గురి చేస్తున్నందుకు సిద్ధమా, ప్రత్యేక హోదా తెచ్చి నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు ఇస్తానని మాయమాటలు మోసం చేసినందుకు సిద్ధమ అని అన్నారు. నువ్వు ఎన్ని రకాలుగా సిద్ధమైన నిన్ను ఎదుర్కొనేందుకు మేము సంసిద్ధంగా ఉన్నామని జ్యోతుల నెహ్రూ అన్నారు. నువ్వు ఓట్ల అడిగే ముందు గత ఎన్నికల్లో సంపూర్ణ మద్య నిషేధం చేసి ఓట్లు అడుగుతానని అన్నావు. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి ఓట్లు అడుగుతానని అన్నావు. ప్రత్యేక హోదా తీసుకొచ్చి ఓట్లు అడుగుతానని అన్నావు. అన్ని తీసుకురాకుండా ఇప్పుడు ఓట్లు ఎలా అడుగుతావని నువ్వు ఓట్లు అడిగే ముందు క్షమాపణ చెప్పి ముక్కు నేలను రాసి ఓట్లు అడగాలని జ్యోతుల నెహ్రూ తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, కొత్త కొండబాబు, జీను మణి బాబు, దాపర్తి సీతారామయ్య , పి టి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన ద్వారా ముందస్తు చికిత్సతో మరణాలు తగ్గించడం సాధ్యం




- మొదటి ఏడాది మెడికోలతో భారీ ర్యాలీ
- ప్లాస్టిక్ వాడకం - క్యాన్సర్‌కు కారకం
- క్యాన్సర్‌పై కలిసి పోరాడుదాం.. కలిసి గెలుస్తాం
- ప్రిన్సిపల్ డా బి. సౌభగ్య లక్ష్మి

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** క్యాన్సర్ నివారణ కోసం సంరక్షణ అంతరాన్ని అధిగమిద్దాం నినాదంతో 2024 లో క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందనీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా బి. సౌభాగ్య లక్ష్మి పేర్కొన్నారు. శనివారం ఉదయం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో క్యాన్సర్ అవగాహన ర్యాలీలో మెడికో లు, వైద్యులు, ఇతర వైద్య&ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా బి. సౌభాగ్య లక్ష్మి మాట్లడుతూ, దేశ వ్యాప్తంగా 2022 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 14 లక్షలకు పైగా కొత్త కేసులు వెలుగు చూసి నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు వెల్లడించాయి. ఆ కారణంగా 9 లక్షల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారన్నారు. క్యాన్సర్ పై అవగాహన కల్పించడం ద్వారా మరణాల రేటును గణనీయంగా తగ్గించడం సాధ్యం అన్నారు. పురుషుల్లో పెదవి-నోరు, ఊపిరితిత్తులు, అన్నవాహిక క్యాన్సర్లు , మహిళల్లో రొమ్ము, గర్భాశయ ముఖద్వార (సర్వై కల్), అండాశయానికి సంబంధించిన క్యాన్సర్లు ఎక్కువగా నమోదవ్వడం చేశామన్నారు. అత్యధిక మరణా లకూ ఈ రకాలే కారణమైనట్లు డబ్ల్యూహెచ్వో గుర్తించడం జరిగిందన్నారు. ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, జీవన విధానం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా క్యాన్సర్ రాకుండా కాపాడుతుందన్నారు. కమ్యూనిటీ మెడిసీన్ ప్రధాన అధికారి డా వివి దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ, క్యాన్సర్ మహమ్మారి పట్ల అవగాహన కలిగి ఉండడం తో పాటు, పొగాకు, మత్తు పదార్థాలను దూరంగా ఉండాలన్నారు. ప్లాస్టిక్ వంటి పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు.ఈ ర్యాలీలో వైద్య కళాశాల ప్రొఫెసర్లు , లెక్చరర్స్ , వైద్యాధికారులు డా కేవి ఫణి మాధవీ , డా వి. సూర్యా రావు, డా ఆర్. సురేంద్ర బాబు, డా కే. దీప్తి , డా జి. స్రవంతి , శ్రీనివాస మూర్తి , శివ ప్రసన్న , పేరయ్య శాస్త్రి , ఆర్ .. శ్రీనివాస్, మొదటి ఏడాది మెడికో లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కదలరు.. వదలరు



- ఇంచార్జి పోస్టుపై మోజు

**కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా కొందరు జిల్లా స్థాయి అధికారుల పరిస్థితి కదలరు వదలరు అన్న చందాన తయారయింది. తాత్కాలిక సర్దుబాటు కోసం ఇన్చార్జిగా నియమించిన అధికారులు వారి స్థానంలో కొత్తవారు వచ్చినా కదలకుండా పైరవీలు చేసుకుంటున్నారు. దీనిపై జిల్లా అధికారులే అసంతృప్తి, అసమ్మతి వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నికల నేపథ్యంలో రెవిన్యూ శాఖకు చెందిన అధికారులు కీలకం. వారు సొంత జిల్లాలో పని చేయకూడదు. అదేవిధంగా మూడేళ్ల సర్వీస్ పూర్తి అయితే కచ్చితంగా బదిలీ చేయాలని నిబంధనలు ఉన్నాయి. ఎన్నికలతో సంబంధం లేని విధులు అంటూ అదే సీట్లు పట్టుకుని వేలాడుతున్నారని సాటి అధికారులే ఆరోపిస్తున్నారు.ఓ అధికారికి మూడు నెలల వ్యవధిలో రెండుసార్లు బదిలీ అయింది. మొదటిసారి బదిలీ అయినప్పుడు రిలీవ్ కాలేదు. నాలుగు రోజుల క్రితం మరోసారి బదిలీ అయింది. కాని ఇప్పుడు కూడా అదే సీటులో కొనసాగే ప్రయత్నం చేస్తున్నారు. ఓ ఉన్నత అధికారిని మూడునెలల క్రితం బదిలీ చేసి కలెక్టరేట్ ప్రాంగణంలోని కార్యాలయంలో జిల్లా పోస్టింగ్ ఇచ్చారు. కానీ ఆయన అక్కడ చేరకుండా అదే స్థానంలో ఉన్న అధికారి అడ్డుకున్నారు. దీంతో మూడునెలలుగా ఆ అధికారి ఎలాంటి పోస్టులు లేకుండా సెలవులో ఉండిపోయారు. తాజా బదిలీలలో ఆ అధికారిని కాకినాడకు బదిలీ చేశారు. ఇప్పుడు కూడా అధికారిని తెలివైన స్థానంలో కూర్చోకుండా ఇంచార్జి అధికారి అడ్డుకుంటున్నారు. జిల్లాకి చెందిన ఎమ్మెల్యేలు, మంత్రుల సిఫార్స్‌లు కూడా పరిగణలోకి తీసుకోకుండా బదిలీలు చేస్తున్నారని ఎమ్మెల్యేలే వాపోతున్నారు. నేరుగా ముఖ్యమంత్రితో తేల్చుకుంటామని ప్రజాప్రతినిధులు హెచ్చరిస్తున్నారు.

### కాంద్రకోటలో మేకను తినేసిన 'వింత జంతువు'



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం కాంద్రకోట గ్రామంలో ఇటీవల కాలంలో వింత వ్యక్తి సంచారం, కుంకుమ, పసుపు, నిమ్మకాయలతో క్షుద్ర పూజలు చేస్తున్నారని, ప్రజలలో వస్తున్న వదంతులతో కాంద్రకోట ప్రజలు భయ భ్రాంతులకు గురవుతున్న సందర్భంలో స్థానిక ఎస్సై వెలుగుల సురేష్, పోలీస్ సిబ్బంది ఆ ప్రాంతం పరిశీలించి, ప్రజలకు అవగాహన కల్పించి, అటువంటివి ఏమి లేవని ఆయన తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గ్రామంలో గల గవర్నమెంటు హాస్పటల్, మసీదు సమీపంలో షేక్ బాషాకు చెందిన మేకను గుర్తు తెలియని జంతువు తినివేయడంతో గ్రామ ప్రజలు మరింత ఆందోళనకు గురవుతున్నారు.

### అలరారీన సాంస్కృతిక కార్యక్రమాలు

- ఆర్ట్స్ కళాశాల వేదికపై ఆకట్టుకున్న నృత్యాలు





**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :**ఆడుదాం ఆంధ్రా జిల్లా క్రీడా ఉత్సవాల ముగింపు వేడుకలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కాల భైరవ అష్టకం, ఆనంద నర్తక గణపతి , అలరులు కురియగా - అన్నమయ్య కీర్తనలు , శ్రావణ బహుళఅష్టకం , సిరిత నవ్వుల వాడ, కులుకక నడవరో , వాడ వాడలా ధన్ ధనారే ధన్ సంప్రదాయ నృత్య కార్యక్రమం తో సినిమా పాటలతో కూడిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పిల్లలు వారిలో ఉన్న ప్రతిభ ను ప్రదర్శించి అందరి మెప్పు పొందడం ద్వారా ఆడుదాం ఆంధ్రా వేడుకలు అత్యంత ఘనంగా ముగిశాయి.

## బీజేపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా శ్యామ్



ఎటపాక,మేజర్‌న్యూస్ : బీజేపీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్‌గా నల్లజాల శ్యామ్ శనివారం నియమితులయ్యారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం నెల్లిపాక గ్రామానికి చెందిన నల్లజాల శ్యామ్ నరేంద్ర మోదీ విధి విధానాలు,వారి పట్ల విశ్వసనీయత, సంక్షేమ పథకాలు అమలు పరిచే విధానంలో పారదర్శకత, పార్టీ క్రమశిక్షణ విధానం నచ్చి పార్టీ మండల అధ్యక్షులు మోదుగు పెరమయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లా ప్రసాద్, ఎస్సి మోర్చా జిల్లా అధ్యక్షులు దుర్గారావు మరియు బీజేవైఎం డివిజన్ కో-కన్వీనర్ సతీష్ నాయక్ ల సమక్షంలో బీజేపీ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సి మోర్చ మండల అధ్యక్షులు, ఎస్సి సెల్ మరియు ఓబీసీ సెల్ నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఇన్నోదయాలో 6న మెగా మెడికల్ క్యాంప్



కాకినాడ, మేజర్ న్యూస్ : ఇన్నోదయ హాస్పిటల్స్ ఆరవ వార్షికోత్సవ సందర్భంగా సోమవారం మెగా మెడికల్ క్యాంపును ఉదయం 9 గంటల నుండి నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ జి.రామ్‌మోహన్, సిఈఓ లావణ్య సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అన్ని విభాగాలకు చెందిన నిష్ణాతులైన వైద్యులచే రోగులను పరీక్షించడం జరుగుతుందని, అన్ని రకముల వైద్య సేవలకు ఉచిత కన్సల్టేషన్ సౌకర్యం ఇవ్వబడుతుందని వారి వివరించారు. బిపి, షుగర్, అవసరమగు ఇన్వెస్టిగేషన్లపై 20 శాతం రాయితీ ఇవ్వబడుతుందని అదేవిధంగా మందులపై 10 శాతం రాయితీ సదుపాయం పొందవచ్చునని వారి వివరించారు. వార్షికోత్సవ సందర్భంగా ఈ ఉచిత సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాలకు 0884-2333033, 9293274444 లో సంప్రదించవచ్చని వారు తెలిపారు.

# ఓటమి భయంతోనే తెదేపా సానుభూతిపరుల ఓట్లు తొలిగింపు

**- ఐపీ అడ్రస్ ద్వారా ఫారం-7**
**దరఖాస్తు చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలి**
**- కొండబాబు**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఓటమి భయంతో తెదేపా సానుభూతిపరుల ఓట్లు తొలిగింపుకు ఎమ్మెల్యే ద్వారంపూడి కుట్రలు పన్నుతున్నాడని, ఓట్ల తొలగింపుకై బల్క్ గా ఫారం-7 లు దరఖాస్తు చేయబడిన ఐపీ అడ్రస్ ద్వారా ఓట్లు తొలగించిన వ్యక్తులపై కేసులు నమోదు చేయాలని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. ఓటర్ మసాయిదా జాబితా అవకతవకలపై శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో కొండబాబు మాట్లాడారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ఓటమి భయంతో తెదేపా సానుభూతిపరుల ఓట్లు తొలిగింపుకు ఎమ్మెల్యే ద్వారంపూడి కుట్రలు పన్నాడని, కాకినాడ వైసిపి పార్టీ కార్యాలయం కేంద్రంగానే తెలుగుదేశం పార్టీ సానుభూతిపరుల ఓట్లు తొలగింపకై బల్క్ గా ఫారం 7 దరఖాస్తు చేయడం జరిగిందని, ఓటర్ లిస్ట్




అవకతవకలపై గతంలో పలుమార్లు జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టడం జరగలేదని, కాకినాడ నగరంలో నమోదు కాపాడుతున్న దొంగ ఓట్లు, తెలుగుదేశం పార్టీ సానుభూతిపరులు ఓట్లు తొలగింపుకై బల్క్‌గా నమోదు కాబడుతున్న ఫారం-7 లపై రాష్ట్ర ఎన్నికల కమిషన్, కేంద్ర ఎన్నికల కమిషన్ వారికి ఫిర్యాదు చేయడం జరగగా, కేంద్ర రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు కాకినాడలో 22 ఎఫ్.ఐ.ఆర్.లు వేసి 130 మందిపై కేసులు నమోదు చేసి చేతులు దులుపుకున్నారని, దీని వెనుక ఉన్న అసలు సూత్రధారులపై ఎటువంటి విచారణ చేపట్టే విధంగా చర్యలు జరగలేదని, అనధికారికంగా కార్పొరేషన్ లాగిన్ లో వైసిపి కార్యకర్తల పేర్లపైనే ఓటర్ తొలగింపుకు ఎమ్మెల్యే కార్యాలయంలోనే దరఖాస్తులు చేశారని, ద్వారంపూడిని నమ్ముకున్న వారు ఎవరైనా జైలుకు వెళ్లడం ఖాయమని, ఓటమి భయంతో అధికార పార్టీ అడ్డదారులు తొక్కుతుందని, దొంగ ఓట్ల వ్యవహారంలో కీలక వ్యక్తులు వదిలేసి అమాయకులపై కేసులు పెట్టడం జరిగిందని, సచివాలయం సిబ్బంది చేత ఆధార్ కార్డులు తీసుకుని ఓట్లు తొలగించే ప్రయత్నం చేశారని, ఐపీ అడ్రస్ ద్వారా ఓట్లు తొలగించమని ఆన్‌లైన్‌లో చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేయాలన్నారు. కాకినాడలో దొంగతనాలు అధికంగా జరుగుతున్నాయని, వాటిని ప్రోత్సహించేది ఎమ్మెల్యే అని, రాబోయే ఎన్నికల్లో ప్రజల ద్వారంపూడికి బుద్ధి చెప్పడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, నాయకులు తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, సయ్యద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ విద్యాలయం సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జ్ ప్రత్యూష



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** శనివారం పెద్దాపురంలోని జవహర్ నవోదయ విద్యాలయాన్ని శనివారం తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, శిక్షణా ప్రణాళిక తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సందర్శన సమయంలో పాఠశాల ఆవరణ, ఆట స్థలం, టాయ్ లెట్స్, డార్మిటరీలు, భోజనశాల, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం యొక్క రుచిని ప్రత్యూష కుమారి పరిశీలించారు.

## రెండు వెహికల్స్ ఢీకొని ఇరువురికి తీవ్ర గాయాలు



రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని డి.మల్లవరం సమీప రింగ్ రోడ్డు వద్ద శనివారం ఎదురెదురుగా రెండు వెహికల్స్ ఢీకొన్న సంఘటనలో ఇరువురు వ్యక్తులకి తీవ్ర గాయాలయ్యాయి. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం లబ్బర్తి పంచాయతీకి చెందిన సిహెచ్.అప్పలనాయుడు, ఇ.దుర్గాప్రసాద్లు ప్రయాణిస్తున్న వెహికల్స్ అదుపుతప్పి ఎదురెదురుగా ఢీ కొనడంతో అప్పలనాయుడు కుడికాలు మోకాలు క్రింద భాగం దెబ్బతింది. అలానే దుర్గా ప్రసాద్ కు స్వల్ప గాయాలు అయ్యాయి. వీరు ఇరువురిని రాజవొమ్మంగి పి హెచ్ సి కి తరలించగా వైద్యాధికారి నాగార్జున ప్రధమ చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం అప్పలనాయుడును కాకినాడ జిజిహెచ్ కు, దుర్గా ప్రసాద్‌ను ఏలేశ్వరం సి హెచ్ సి కి రిఫరల్ చేయగా 108లో తరలించారు.

## భక్తజనంతో పులకించిన వాడపల్లి





**ఆత్రేయపురం,మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామివారి ఆలయం శనివారం భక్తజనంతో పులకించింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో కర్ణాటక, ఒడిస్సా, తమిళనాడు, ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిమంది భక్తులు తరలివచ్చి గోవిందా ముకుందా అంటూ స్వామివారిని దర్శించి మొక్కుబడులు తీర్చుకుంటున్నారు. స్వామివారికి సుప్రభాత సేవ, నీరాజన మంత్రపుష్పం, పుణ్యా వచనం, కళ్యాణం వంటి కార్యక్రమాలను అర్చక బృందం వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులకు ప్రసాద వితరణ అనంతరం అన్నదానం నిర్వహించారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.30 లక్షలు సమకూరింది. ఆలయంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఈవో ముదునూరి సత్యనారాయణరాజు, ఎస్సై బి.వై.కిరణ్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## సర్పంచ్ ఫిర్యాదుపై విచారణ

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం మండల పరిధిలోని మెర్లపాలెం రెవిన్యూ పరిధిలో ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ అక్రమంగా బాటలు వేసి ఇసుక త్రవ్వకాలు నిర్వహిస్తున్నారని గ్రామ సర్పంచ్ మెర్ల శ్రీరామచంద్రమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శనివారం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో కొత్తపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.సురేఖ ఇసుక త్రవ్వకాలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు విచారణ జరిపినట్లు, నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు తెలిపారు.

# తెలుగుదేశం టికెట్ ఇస్తే పోటీ చేస్తా

**- బీసీ సేన అధ్యక్షులు యాట్ల నాగేశ్వరరావు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, పొలిట్ బ్యూరో సభ్యుడు కింజారపు అచ్చెన్నాయుడు ను గుంటూరు జిల్లా మంగళగిరి లోని టీడీపీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రామచంద్రపురం నియోజకవర్గం మైనార్టీ బీసీ సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రామచంద్రపురం నియోజకవర్గంలో సుమారు 21 బీసీ కులాలు ఉన్నాయని, వారందరి ఓటు బ్యాంకు దాదాపు 49,000 కు పైగా ఉన్నప్పటికీ నియోజకవర్గంలో బీసీ లకు సామాజిక న్యాయం జరగలేదని కావున నియోజకవర్గంలో మార్పు కొరకు మైనార్టీ బీసీ సంఘం తరుపున మరియు తాను స్థానికుడిని కాబట్టి తనకు టీడీపీ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి గా అవకాశం ఇవ్వాలని అయన కోరారు. మైనార్టీ బీసీ సంఘంతోబాటు నియోజకవర్గంలో ఉన్న అన్ని సామాజికవర్గాలు మద్దతు తనకు ఉంటుందని మరియు నియోజకవర్గంలోని పరిస్థితులు ఆయనకు వివరించానని తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గం లో తాను గత 12 సంవత్సరాలు నుండి ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా పోరాట కార్యక్రమాలు మా సంఘం సభ్యులు సహకారంతో చేశామని, మాది రాజకీయ కుటుంబం అని, మరెన్నో సేవా కార్యక్రమాలు ప్రజలకు సేవ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. అచ్చెన్నాయుడు స్పందించి రామచంద్రపురం నియోజకవర్గం టికెట్ విషయం గురించి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుతో చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రాష్ట్రంలో పది లక్షలు జనాభా కలిగి ఉన్న బెస్తా, గంగపుత్ర కుల సంఘాలు తమకు మద్దతు ఇచ్చారని తెలిపారు.

## జిల్లా స్థాయి పోటీల్లో 'రంపచోడవరం' క్రీడాకారులు విజయం





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పాడేరులో జనవరి 31నుండి ఈనెల 2వ తేదీ వరకు జరిగిన 'ఆడుదాం ఆంధ్రా టోర్నమెంట్' జిల్లా స్థాయి ఆటల పోటీలలో రంపచోడవరం నియోజకవర్గం క్రీడాకారులు విజయ దుందుభి మోగించారు. జిల్లా స్థాయిలో మొత్తం మూడు అసెంబ్లీ నియోజకవర్గాలకు (అరకు, పాడేరు, రంపచోడవరం) చెందిన 15 సంవత్సరాలకు పైబడిన యువతీ యువకులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, షటిల్ డబుల్స్, క్రికెట్ పోటీలను నిర్వహించారు. గ్రామ సచివాలయం, మండల, నియోజకవర్గ స్థాయిలో ఆటలు పోటీలు జరిగాయి. చివరగా రాష్ట్ర స్థాయి పోటీలు విశాఖపట్నంలో ముగుస్తాయి. ఈ ఆటల పోటీలలో మొత్తం 140 సచివాలయాల నుండి 15,960 మంది మగ, ఆడ యువత పాల్గొన్నారు. ఈ పోటీలలో నియోజకవర్గం, జిల్లాస్థాయిలో మొదటి, ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచినవారికి మెరిట్ సర్టిఫికెట్ లు, షీల్డ్స్, మెడల్స్ బహూకరించడం జరిగింది. అంతే కాకుండా క్యాష్ ప్రైజెస్ వారి అకౌంట్‌లోకి నేరుగా జమ చేయడం జరుగుతుంది. విజేతల వివరాలు. 1) కబడ్డీ మెన్ - విన్నర్స్ 2) ఖో ఖో మెన్ - విన్నర్స్ 3) విమెన్ ఖో ఖో- విన్నర్స్ 4) విమెన్ షటిల్ - విన్నర్స్ 5) వాలీబాల్ మెన్ - రన్నర్స్ 6) విమెన్ వాలీబాల్ రన్నర్స్ 7) షటిల్ మెన్ - రన్నర్స్ 8) విమెన్ కబడ్డీ - 3 ప్లేస్ 9) క్రికెట్ మెన్ - 3 ప్లేస్ సాధించారు. రాష్ట్ర స్థాయి టోర్నమెంట్ ఈ నెల 5వ తేదీ నుండి 10వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించడం జరుగుతుంది. ఈ ఆటల పోటీల నిర్వహణకు రంపచోడవరం నియోజకవర్గంలో సుమారు 150 మంది పీడీ, పీఈటీ లు నిరంతరం శ్రమించి టోర్నమెంట్ ను విజయవంతం చేయడం జరిగింది. వారందరికీ కంగల పోతురాజు, రంపచోడవరం నియోజకవర్గం స్పోర్ట్స్ కోఆర్డినేటర్ కృతజ్ఞతలు తెలియజేసారు. రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా నుండి విన్నర్స్ ను మాత్రమే పంపిస్తామని, వారితో సీనియర్లు, అనుభవజ్ఞులైన పీడీ, పీఈటీ లను పంపిస్తామని తెలిపారు.

## అర్హత పరిశీలన, అనువైన స్థలాల సేకరణ ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలి




**కాకినాడ, మేజర్ న్యూస్ :** జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాల పంపిణీ పథకం క్రింద లబ్దిదారుల అర్హత పరిశీలన, అనువైన స్థలాల సేకరణ ప్రక్రియను సత్వరం పూర్తి చేయాలని జిల్లాకలెక్టర్ డా.కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో జర్నలిస్ట్‌లకు ఇళ్ల స్థలాల పంపిణీ పథకం అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లాలో అక్రిడిటెడ్ జర్నలిస్ట్‌ల నుండి నిర్ధేశిత గడవులోపున అందిన ధరఖాస్తులపై మండలాలవారీగా క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి అర్హులైనవారి జాబితాలను క్రోడీకరించాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆర్డిఓలను ఆదేశించారు. అలాగే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అర్హులైనవారికి ఒక్కక్కరికీ 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాల పంపిణీకి అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని, ప్రభుత్వ భూమి లేని మండలాల్లో అవసరమైన మేరకు, జర్నలిస్ట్‌లకు అనువైన ప్రయివేట్ భూములను సేకరించాలని సూచించారు. కమిటీలోని జర్నలిస్ట్ సభ్యులు, ఆర్డిఓలు, డిఐపిఆర్ఓలు సంయుక్తంగా గుర్తించిన భూములను పరిశీలించాలని, యోగ్యమైన భూముల సేకరణకు ప్రతిపాదనలు వెంటనే సిద్ధం చేయాలని ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ భూసేకరణలో ప్రతిపాదనలలో సామాజిక అవసరాలు, పౌర సదుపాయల అభివృద్ధికి ప్రణాళికలు, నిధుల అవసరాలను కూడా పొందుపరచాలని ఆర్డిఓలకు సూచించారు. పెద్దాపురం డివిజన్ పరిధిలో అవసరం మేరకు ప్రభుత్వ అందుబాటులో ఉన్నాయని, భూసేకరణ అవసరం లేదని ఆర్డిఓ జె.సీతారామారావు తెలిజేశారు. కాకినాడ డివిజన్ పరిధిలో కాకినాడ అర్బన్, రూరల్ మండలాలు మినహా అన్ని మండలాల్లో ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నాయని, ఈ రెండు మండలాల జర్నలిస్ట్ కొరకు పండూరు, సామర్లకోట లలో భూములను గుర్తించామని కాకినాడ ఆర్డిఓ ఇట్ల కిషోర్ తెలియజేశారు. ఈ గుర్తించిన భూములను సమావేశానంతరం పరిశీలించి తమ అభిప్రాయాలను తెలిజేయాలని జర్నలిస్ట్ సభ్యులను జిల్లా కలెక్టర్ కోరారు. తదుపరి సమావేశానికి నిర్ధిష్ట ప్రతిపాదనలతో రావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఇన్‌చార్జి డిఆర్ఓ కె.శ్రీరమణి, జిల్లా సమాచార పౌర సంబంధ అధికారి డి.నాగార్జున, జర్నలిస్ట్ సభ్యులు లక్కింశెట్టి శ్రీనివాసరావు, వాడ్రేవు శ్రీనివాస ప్రసాదరావు, మచ్చా ప్రకాష్ పాల్గొన్నారు.

## 10న 'చేయూత'లో మెగా రక్తదాన శిబిరం




కాకినాడ, మేజర్ న్యూస్ : చేయూత సంస్థ ఆధ్వర్యంలో ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి సహకారంతో ఈ నెల 10న స్థానిక శ్రీనగర్ ఆదిత్య స్కూల్ ప్రాంగణంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు చేయూత సంస్థల అధ్యక్షులు రవి తెలిపారు. చేయూత సంస్థ 6వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆదిత్య విద్యాసంస్థల సహకారంతో వెయ్యి రోజుల నిత్యాన్నదాన కార్యక్రమం పూర్తయిన సందర్భంగా ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని రోటరి బ్లడ్ బ్యాంక్ మరియు రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ సంయుక్త సహకారంతో సుమారు వెయ్యి మంది రక్తదాతలు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తారని, తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కొరకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించ దలిచామని రవి వివరించారు. ఇదే సందర్భంగా 'ఓ యువతా మేలుకో' అనే అంశంపై బిజినెస్ ఆచార్య, మాస్టర్ మోటివేటర్ బ్రదర్ షఫి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగిస్తారని రవి వివరించారు. చేయూత స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఆదిత్య చైర్మన్ శేషారెడ్డి సహకారంతో నిర్వహించనున్న ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేయవల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేసారు.

మెగా రక్తదాన శిబిర పోస్టర్‌ను రోటరి గోల్డెన్ జూబ్లి క్లబ్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.ఎస్.వి.ఎస్.రావు, క్లబ్ అధ్యక్షులు నరహరిశెట్టి రవికృష్ణ, రోటరి అసిస్టెంట్ గవర్నర్ ఉదయభానులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక సమావేశంలో శ్యామ్ ఇన్‌స్టిట్యూట్ చైర్మన్ శ్యామ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధిగ్రస్తులకు ఈ శిబిరం ఎంతగానో ఉపయోగపడుతుందని, యువతతో పాటు ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదాన శిబిరంలో పాల్గొనవల్సిందిగా కోరారు. గత ఆరు సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే చేయూత సంస్థ ప్రజల అభిమానాన్ని చూరగొనడమే కాక, విపత్కర సమయాలలోను అండగా నిలిచిందని శ్యామ్ వివరించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి చందుతోపాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుక

**- 1969-74 కాలం విద్యార్థుల అపూర్వ కలయిక**




**అనపర్తి, మేజర్ న్యూస్ :** ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ వేడుక ఇటీవల భీమిలి లో గల ఒక ప్రవేటు రిసార్ట్ లో ఘనంగా జరిగింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ విద్యార్థుల 1969-74 బ్యాచ్ విద్యార్థులు అందరు ఒకచోట కలుసుకుని ఆనందంగా గడిపారు. సుమారు 50 ఏళ్ళ క్రితం ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని దేశ, విదేశాల్లో వివిధ హోదాల్లో స్థిరపడిన వారు అందరు స్వర్ణోత్సవ వేడుక (50 సంవత్సరాలు) లో పాల్గొన్నారు. ఈ రీయూనియన్ ఫంక్షన్‌లో భాగంగా అందరూ కలిసి తాము విద్యని అభ్యసించిన యూనివర్సిటీకి వెళ్లి అక్కడి అధ్యాపకులను , వివిధ శాఖల్లో గల హెడ్ లను కలిసి తమ అనుభవాలు, జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. అనపర్తి మండలం పొలమూరు కు చెందిన జిల్లా పరిషత్ మాజీ ప్రతిపక్ష నాయకుడు సత్తి రామారెడ్డి, అనపర్తి చెందిన టి వి కృష్ణ సైతం ఈ వేడుకల్లో పాల్గొని స్నేహితులతో నాటి మధుర స్మృతులను పంచుకున్నారు.

## విఆర్వోలకు పదోన్నతులు పట్ల హర్షం - బాపూజీ



కాకినాడ, మేజర్ న్యూస్ : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 101 మంది గ్రేడ్-2 విఆర్వోలకు గ్రేడ్-1 విఆర్వోలుగా పదోన్నతులు కల్పించడం పట్ల వీఆర్వో సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి మరియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల విఆర్వోల గౌరవ అధ్యక్షులు మద్దాల బాపూజీ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ప్రవీణ్ ఆదిత్య ను సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బాపూజీ మాట్లాడుతూ గ్రేడ్-2 గ్రామ రెవిన్యూ అధికారులకు గ్రేడ్-1 విఆర్వో పదోన్నతి కల్పించుటకు జీవో 166 సాధించుటలో, అమలు చేయుటకు ఎంతగానో కృషి చేసిన విఆర్వోల రాష్ట్ర అధ్యక్షులు రవీంద్రరాజుకి ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియజేస్తున్నా మన్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో గ్రేడ్-2 గ్రామ రెవిన్యూ అధికారులకు సీనియారిటీ లిస్ట్ పబ్లికేషన్ చేయించుటలో పలుమార్లు కాకినాడ కలెక్టరేట్ వెళ్లి ఉన్నత అధికారులతో మాట్లాడి ఎంతగానో కృషి చేసిన కాకినాడ గ్రామ రెవిన్యూ అధికారుల జిల్లా అధ్యక్షులు కె.వి.వి. సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షుడు అనిశెట్టి రామకృష్ణ, కాకినాడ డివిజన్ సెక్రెటరీ కిషోర్ లకి గ్రేడ్-2 విఆర్వోల నాయకులు శేఖర్, తాతారావు, శ్రీదేవి, సత్యవేణి, శేషగిరిరావు, నాగేశ్వరరావులకు ప్రత్యేక అభినందనలు తెలియ చేస్తున్నామన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో (కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి) గ్రేట్-2 విఆర్ఓ లకు 101 మందికి గ్రేడ్-1 విఆర్వోలుగా పదోన్నతులు లభిస్తున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

## దాతృత్వమే యువతకు నిజమైన ఆనందం



కాకినాడ, మేజర్ న్యూస్ : అభాగ్యులకు ఆసరాగా నిలుస్తూ వారి జీవితాల్లో నింపుతున్న వెలుగుల్లోనే యువత ఆనందాన్ని చూస్తున్నారని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్‌లో మీకోసం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకుల పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాత్కాలిక ఆకర్షణ, ఆనందం కోసం కొందరు యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన యువకులు మీకోసం స్వచ్ఛంద సంస్థను స్థాపించి పలు సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు పిల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ చిన్న చిన్న పనులతో ప్రారంభమైన తమ సంస్థ నేడు బృహత్తర లక్ష్యాల దిశగా సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శివశంకర్, బాలు, వెంకీ, బాబి, మణికంఠ, రాజా, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించే ధర్నాలకు**

## అనుమతి ఇవ్వరా..? యుటిఎఫ్ సూటి ప్రశ్న



**కూనవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల అధ్యక్ష/ప్రధాన కార్యదర్శులకు ది.4.02.2024 వ తేదిన అనగా రేపు విశాఖపట్నంలో సిపిఎస్ ఉద్యోగస్తుల ఆధ్వర్యంలో ఓట్ ఫర్ ఓపిఎస్ (పాత పెన్షన్ స్కీమ్) నినాదంతో ధర్నాకు పిలుపు ఇచ్చి ఉన్నారు. సదరు ధర్నాకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఏ విధమైన అనుమతులు ఇవ్వనందున మీరు సదరు ధర్నాకు వెళ్ళరాదు.వెళ్ళినచో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని కావున ముందస్తు చర్యల్లో భాగంగా ఈ రోజు కూనవరం సబ్-ఇన్స్పెక్టర్ అఫ్ పోలీసు స్టేషన్ వారు నోటీస్ లు జారీచేయడం జరిగింది. ఈ విషయం పై యు.టి.ఎఫ్.కూనవరం మండల అధ్యక్ష/ ప్రధాన కార్యదర్శులు ఎ.నాగేశ్వరరావు, పి.కన్నారావు మాట్లాడుతూ వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రేపు విశాఖపట్నం ఎటువంటి ధార్నకు పిలుపు ఇవ్వలేదని, వేరే సిపిఎస్.ఉద్యోగస్తుల సంఘం పిలుపులో భాగంగా వాళ్ళు ధార్న చేస్తుంటే మాకు నోటీసులు జారీ చేయడం విడ్డూరంగా ఉందని,యు.టి.ఎఫ్.సంఘం అంటే ఎందుకు అంత భయం అని, ముందస్తు అరెస్టులతో ప్రజాస్వామ్యాన్ని అప్రజాస్వామికం చేయడమే అని అన్నారు.

## వరరామచంద్రాపురం తహాశీల్దార్‌గా మౌలానా పాజిల్...?



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** వరరామచంద్రాపురం తహసీల్దార్‌గా సయ్యద్ మౌలానా ఫాజిల్ నియమితులయ్యారని సమాచారం. ఇటీవల(గతంలో) వరకు,వరరామచంద్రాపురం తహసీల్దార్‌గా పనిచేసిన ఎన్ శ్రీధర్, ఎన్నికల నియమావళిలో భాగంగా, పదోన్నతిపై వేరే జిల్లాకు బదిలీఅయ్యారు. ఆయన స్దానంలోఉమ్మడి పచ్చిమగోదావరి జిల్లా, నర్సాపురం, తహసీల్దార్‌గా పనిచేస్తున్న మౌలానా ఫాజిల్, ఇక్కడకు రానున్నారని సమాచారం

ఫాజిల్ సోమవారం, వరరామ చంద్రాపురం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టనున్నారని తెలిసింది.మౌలానా ఫాజిల్, ఎన్నికలు ముగిసే వరకు మాత్రమే, వరరామచంద్రాపురం తహసీల్దార్‌గా కొనసాగు తారని సమాచారం, ఆతరువాత తిరిగి మళ్లీ పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం తహసీల్దార్‌గా వెళ్ళిపోనున్నారని సమాచారం.

## శనీశ్వర స్వామి ఆలయంలో భక్తులు తైలాభిషేకాలు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర (శనేశ్వర)స్వామి వారి దేవస్థానంలో శనివారం సందర్భంగా తెల్లవారుజాము నుండి స్వామి వారికి ప్రాతఃకాల అర్చన నిర్వహించి, అనంతరం భక్తులచే తైలాభిషేకాలు, సర్వ దర్శనములు జరిపించారు. తైలాభిషేకం టికెట్ల ద్వారా రూ.1,06,103,మనియార్డర్లు ద్వారా రూ.3,828 అలాగే అన్న ప్రసాదం విరాళాలుగా రూ.36,958 ఆదాయం వచ్చాయని ఆలయ కార్య నిర్వహణ అధికారిణి కె.విజయలక్ష్మి తెలియజేశారు.

# మెగా డీఎస్సీ కాదు..దగా డిఎస్సీ..!

**– తెలుగుదేశం నాయకులు నామన రాంబాబు**

**పి.గన్నవరం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పాలనలో రాష్ట్రానికి కంపెనీలను తీసుకొస్తే, జగన్మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రాన్ని గంజాయిని తెచ్చాడు. దేశంలో ఎక్కడ గంజాయి పట్టుబడిన దాని మూలాలు ఆంధ్రప్రదేశ్లోనే ఉండటం జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు నిదర్శనమని విమర్శించారు. ఆయన పి. గన్నవరంలో ఓ ప్రకటన విడుదల చేశారు. అధికార వైపాక నేతల కనుసన్నలలో రాష్ట్రంలో గంజాయి విచ్చలవిడిగా స్మగ్లింగ్ జరుగుతుందని విమర్శించారు. జగన్ రెడ్డి పాలనలో విచ్చలవిడి గంజాయి స్మగ్లింగ్ వల్ల ఆ గంజాయి మత్తులో పడి యువత జీవితాలు నాశనం అవుతున్నాయని ఇప్పటివరకు అధికార నాయకులు చేసే గంజాయి స్మగ్లింగ్ ఇప్పుడు పోలీసులు కూడా అక్రమ వ్యాపారంలోకి ప్రవేశం చేసేశారని అని విమర్శించారు.

గంజాయి మాఫియాకి ఏపీ సర్కార్ పెద్దలు అండదండలు ఉన్నాయని తెలిసిన పోలీసులు గంజాయి స్మగ్లర్‌గా అవతారం ఎత్తారని విమర్శించారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం జగన్ కాఖీలను ప్రైవేటు ఫ్యాక్షన్ సైన్యంగా వాడటంలో వారికి నేరాలు అలవాటైపోయాయని, 22 కిలోల గంజాయితో కాకినాడ ఏపీఎస్పీ మూడో బెటాలియన్ హెడ్ కానిస్టేబుల్ మరో కానిస్టేబుల్ హైదరాబాద్ పోలీసులకు చిక్కడం ఏపీలో పోలీసులే గంజాయి స్మగ్లర్గా మారిన దుస్థితిని వెల్లడిస్తుందని అన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడ వలసిన పోలీసులే ఇలా గంజాయి స్మగ్లింగ్ లకు పాల్పడితే పట్టు పడటం ఆర్థిక నేరస్తుడు జగన్ రెడ్డి పాలనకు అర్థం పడుతుందని నామన విమర్శించారు. తెలుగుదేశం పాలనలో పెట్టుబడులు ప్రథమ స్థానంలో ఉండే ఆంధ్రప్రదేశ్... నేడు వైపాక పాలనలో స్మగ్లింగ్లో ముందు వరుసలో నిలవడం సిగ్గుచేటని విమర్శించారు.



అలాగే ప్రతి సంవత్సరం జనవరి నెలలో జాబు క్యాలెండర్ ఇస్తానని చెప్పి యువతను మభ్యపెట్టి 2019లో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారం రాగానే జాబు క్యాలెండర్ మర్చిపోయి ఇప్పుడు ఎన్నికలకు ముందు హడావిడిగా డీఎస్సీ అని ప్రకటించి టీచర్ పోస్టులు 50 వేల ఖాళీలు ఉన్నట్లయితే కేవలం 6100 పోస్టులు మాత్రమే ప్రకటించడం సిగ్గుచేటని, యువతను మరొక మారు మోసం చేయడానికి సిద్ధంగా ఉన్నాడని నామన విమర్శించారు. ఇప్పటికైనా యువత మేలుకొని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసినట్లయితే ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలను కల్పించటంతో పాటు, నిరుద్యోగులకు ఉద్యోగం వచ్చేవరకు కూడా నెలకు ?3,000 నిరుద్యోగ భృతిని కూడా ఇవ్వడం జరుగుతుందని అన్నారు. యువత భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రిగా ఎన్నుకొని రాష్ట్ర అభివృద్ధితో పాటు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుకోవడానికి మనమందరం సమిష్టిగా కృషి చేయాలని నామన అన్నారు.

## నూతన తహాశీల్దార్‌గా ఎలీషా



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** మండల తహశీల్దార్‌గా జి.ఏలీషా శనివారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం లోని తహశీల్దార్‌గా పనిచేస్తూ ఎన్నికల నేపథ్యంలో జరిగిన బదిలీల్లో భాగంగా కొత్తపేటకు వచ్చారు. శనివారం ఉదయం అమలాపురంలో జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్లా ని మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.గతంలో పనిచేసిన జి.డి.కిషోర్ బాబు ఎన్టీఆర్ జిల్లా విజయవాడ వెస్ట్ కు బదిలీపై వెళ్లారు.

## వృత్తి విద్యార్థులకు శిక్షణ తరగతులు..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ కోర్సులో ( ఆటోమోటివ్ ట్రేడ్) శిక్షణలో భాగంగా ఒకేషనల్ టీచర్ బి.మహేష్ పర్యవేక్షణలో శుక్రవారం పారిశ్రామిక సందర్శనలో భాగంగా ఆర్టీసీ డిపో ను సందర్శించి అక్కడ గ్యారేజ్ లో బస్సు విడి భాగాలు, వివిధ అంశాలపై అక్కడ వర్క్ షాప్‌లో గల నిపుణులతో మాట్లాడి అవగాహన చేసుకున్నారు. అదేవిధంగా డి.శివాజీ ( అగ్రికల్చర్ ట్రేడ్) శిక్షణలో భాగంగా రైస్ మిల్లులను విద్యార్థులు సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెన్న శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎం. చిన్నిబాబు, ఎం. లోవప్రసాద్, వి. శ్రీరామ్ , జె ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అద్వానీకి భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అగ్రనేత, భారతదేశ మాజీ ఉపప్రధాని లాల్ కృష్ణ అద్వానీకి భారత ప్రభుత్వం అత్యున్నత పౌర పురస్కారం "భారతరత్న" ప్రకటించడం పట్ల భారతీయ జనతా పార్టీ మీడియా ప్యానల్ లిస్ట్ దువ్వూరు సుబ్ర హ్మణ్యం హర్షం ప్రకటించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ కార్య కర్తగా, భారతీయ జనసంఘ నాయకుడిగా, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక సభ్యుడిగా, కేంద్ర సమాచారశాఖ మంత్రిగా, భారత ఉప ప్రధానిగా, అంతకుమించి రామ జన్మభూమి ఉద్యమ రూపశిల్పిగా ఆయన దేశానికి చేసిన సేవలు సేవలకు దక్కిన అత్యున్నత గౌరవ పురస్కారం ఇదని దువ్వూరి అభిప్రాయపడ్డారు. ఇందిరా విధించిన నేషనల్ ఎమర్జెన్సీ వ్యతిరేకిస్తూ 1975 లో లోక్ నాయక్ జయప్రకాష్ నారాయణ మరియు ఆయన సహచరుడైన అటల్ బిహారీ వాజ్పాయ్ తోసహా అద్వానీ జైలు శిక్షణ అనుభవించారని, అద్వానీకి ఆలస్యంగానైనా ఈ గౌరవం పురస్కారం దక్కడం పట్ల భారతీయ జనతా పార్టీ ప్రతి కార్యకర్త మాత్రమే కాదు ప్రతి భారతీయుడు భావోద్వేగానికి గురవుతున్నారని దువ్వూరి అన్నారు.

## ఏలూరు సిద్ధం సభకు భారీగా తరలింపు..



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఏలూరులో నిర్వహించే సిద్ధం సభకు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. శనివారం జాతీయ రహదారి జాతీయ రహదారి టోల్గేట్ వద్ద నుండి నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే పరుపు సుబ్బారావు సిద్ధం సభకు వెళ్లే వాహనాలకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ అభివృద్ధి పథకాలకు పెద్దపీట వేసి జనరంజక పాలన నిర్వహిస్తున్నారని ప్రజా సంక్షేమం కోసం పాటుపడే మళ్ల మన రాష్ట్రానికి కావాలని ఆయన ఆకాంక్షించారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యే సిద్ధం సభకు స్వచ్ఛందంగా కార్యకర్తలు తరలి వెళు న్నారని వైకాపా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అలాగే మార్గమధ్యంలో కార్యకర్తలు ఎలాంటి అవాంతరాలు కలగకుండా త్రాగునీరు భోజనాలు వంటి సదుపాయాలని ఆయనే దగ్గరుండి చూసుకున్నారు.

## ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్‌ను పరిశీలించిన సర్పంచ్ విజయలక్ష్మి



**అల్లవరం, మేజర్ న్యూస్ :** అల్లవరం మండలం బోడ సకుర్రు గ్రామపంచాయతీ పరిధిలో జగనన్న కాలనీలో పేదలందరికీ ఇచ్చిన ఇళ్ల స్థలాలను లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రభుత్వం చేసి ఇవ్వటం జరుగుతుంది. గ్రామంలో వీఆర్వో గెద్దాడ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి సింగంపల్లి దుర్గాశ్రీను ద్వారా సచివాల యంలో రిజిస్ట్రేషన్ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా సక్రమంగా జరుగుతుందా లేదా అని గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి పరిశీలించారు.

## పెరవలి తహసిల్దార్‌గా దాసరి సుధ



**పెరవలి,మేజర్‌న్యూస్ :** పెరవలి మండలం నూతన తహసిల్దార్ గా దాసరి సుధ ఫిబ్రవరి మూడో తారీకు శనివారం బాధ్యతలు స్వీకరించారు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తాసిల్దార్ల బదిలీలు జరిగిన సంగతి విధితమే.

అందులో భాగంగా ఏలూరు జిల్లా ముసునూరు మండలం లో తాసిల్దార్ గా పని చేయుచున్న దాసరి సుధ ముసునూరు మండలం నుండి పెరవలి మండలానికి బదిలీపై నూతనంగా వచ్చారు. ఇక్కడ ఇప్పటివరకు తాసిల్దార్ గా పనిచేస్తున్న టీ రాజరాజేశ్వరి బదిలీపై వెళ్లారు.

## మనోహర్‌లాల్ గుప్తా ఆధ్వర్యంలో 'మేము సిద్ధం' కార్యక్రమం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ సిటి ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో నూకాలమ్మగుడి ప్రాంతంలో మనోహర్‌లాల్ గుప్తా ఆధ్వర్యంలో చెత్త పన్ను వేసిన చెత్త ప్రభుత్వాన్ని తరిమివెయ్యడానికి మేము సిద్ధం అని అంటూ మేము సిద్ధం అనే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వాశిరెడ్డి శివ మాట్లాడుతూ చరిత్రలో రకరకాల పన్నులు వేసిన చక్రవర్తులు గురించి చదువుకున్నామనీ, నేడు చెత్త మీద పన్ను వేసిన ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా చూస్తున్నామన్నారు. ఈ జగన్మోహన్ రెడ్డికి ప్రభుత్వం అంటే పన్నులు వేసి పాలించడం అని అనుకుంటున్నాడు తప్ప ప్రజాసంక్షేమం చూడాల్సిన బాధ్యత అన్నది అర్థం కాకపోవడం మన దురదృష్టం అని అంటూ నాడు ఇది తెలియక అత్యధిక సంఖ్యలో ఎం.ఎల్.ఏ లను ఇచ్చి అధికారాన్ని ప్రజలు కట్టబెట్టారనీ, నేడు ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని వై.సి.పి ప్రభుత్వాన్నీ ఇంటికి పంపడానికి మేము సిద్ధం అంటున్నారని, త్వరలో జనసేన–తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రజాసంక్షేమ ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అట్ల సత్యనారాయణ, సిటి ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, గంగమల్ల వీరబాబు, వాసు రెడ్డి, సత్య కుమార్, సుంకర సురేష్, అడబాల రాజేంద్రప్రసాద్, కంట రవిశంకర్, చీకట్ల శ్రీనివాసు, సాధనాల గంగాధర్, కిరణ్ గేహ్లోట్, సమీర్, దారపు సతీష్, మావులూరి సురేష్, ఏడిద సత్య, వాసిరెడ్డి సుబ్బారావు, బండి సుజాత, సోనీ ఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణా కార్యక్రమంపై జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 9వ తేదీన జరుగు జాతీయ నులిపుగుగల నివారణా కార్యక్రమంలో భాగంగా, శనివారం ఉదయం నులిపుగుగల నివారణా కార్యక్రమంపై జిల్లా అధికారుల సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. నరసింహ నాయక్ , వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడుతూ నులిపురుగులు ఉన్న పిల్లలు పోషకాహార లోపం, రక్తహీనతలతో ఎక్కువ అలసిపోతారని మరియు శారీరక, మానసిక అభివృద్ధిలో మందకొడిగా వుంటారని తెలియచేసారు. జిల్లాలో వున్న ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అంగన్వాడీ సెంటర్లు, స్కూల్స్ మరియు కళాశాలలో గోడపత్రికలు ప్రదర్శించి అవగాహన కల్పించడంతో పాటు జిల్లాలో ప్రజలందరూ వారి పిల్లలకు అనగా 1 సంవత్సరం నుండి 19 సంవత్సరాలు వయస్సుగల వారికి ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనత నుండి కాపాడు కోవచ్చునని, సమీప అంగన్వాడీ కేంద్రాలలో అన్నీ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్, నర్సింగ్, మొదటి సంవత్సరం చదువుతున్న డిగ్రీ, ఇంజనీరింగ్ మరియు మెడికల్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు మరియు పాఠశాలకు వెళ్లని పిల్లలకు కూడా నులిపురుగుల మాత్రలను ఉచితంగా ఇవ్వబడుననని తెలియచేశారు. జిల్లాకు అవసరమగు ఆల్బెండజోల్ మాత్రలు ఈ నెల 7వ తారీఖు నుంచి ఎంపిడిఓల ద్వారా విద్యాసంస్థలకు అందచేస్తామని తెలిపినారు 09-02-2024 జాతీయ నులిపుగుగల నివారణా దినోత్సవం రోజున 1-2 సంవత్సరములు గల పిల్లలకు సగం మాత్ర మరియు 2-19 సంవత్సరముల గల పిల్లలకు ఒక మాత్రను వేసుకోవాలని సూచించారు. 1-5 సంవత్సరములు గల పిల్లలకు మాత్రను నీటిలో పొడిచేసి ఇవ్వాలని సూచించారు.. అన్ని డిపార్ట్మెంట్ల సహకారంతోనే ప్రోగ్రాం విజయవంతం చెయ్యగలమని పేర్కొన్నారు. జాతీయ నులిపుగుగల నివారణా దినోత్సవం రోజున హాజరు కాని పిల్లలకు వీళ్ళీ ఖుఎ 16-02-2024 న ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమములోజిల్లా ప్రోగ్రాంఆఫీసర్ఎస్పిడి&ఆర్బిఎస్కిడా. అరుణ,సి.ఈ.ఒ-జెడ్ పి,డి.ఈ.ఒ, పి.డి.ఐ.సి.డి.ఎస్, ఎంహెచ్ఐ, ఎం & హెచ్- ప్రోగ్రాం ఆఫీసర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వినియోగదారుల హక్కులపై అవగాహన అవసరం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** వినియోగ దారుల హక్కుల పై అవగాహన ద్వారా మోసాల బారిన పడకుండా నాణ్యమైన వస్తుసేవలు పొందే వీలుంటుందని సామర్లకోట మండల విద్యాశాఖ అధికారి వై శివ రామకృష్ణయ్య పేర్కొన్నారు.శనివారం సాయంత్రం స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ లో ప్రధానోపాధ్యాయులు తోటకూర సాయి రామకృష్ణ అధ్యక్షత న స్కూల్ విద్యార్థులకు పాటశాల వినియోగదారుల క్లబ్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఏం యి ఓ హాజరైనారు.పెద్దాపురం డివిజన్ వినియోగదారుల ఫోరం కన్వీనర్ బి సూర్యనారాయణ మూర్తి,లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్స్పెక్టర్ వి.మోహన్ లు విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.ప్యాకేజీ లతో సహ తయారీ తేదీ, ఎక్స్పిరింగ్ తేదీ,ఏం ఆర్ పి ల పైనా,తూనికలు కొలతలు పైనా అవగాహన కల్పించారు.విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికి ఇటువంటి కార్యక్రమాల ద్వారా కృషి చేస్తున్నట్లు ,ప్రశ్నించడం ద్వారా హక్కుల పరి రక్షణ వీలవుతుందని హెచ్ ఏం సాయి రామకృష్ణ తెలిపారు.అనంతరం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో క్లబ్ కన్వీనర్ జి గోవిందు,వి రాజు,కే అరుణ, ఏ.ఎల్ .వి. కుమారి,జి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణములు, వ్యాపార సంస్థలన్నీ కార్మిక శాఖ లైసెన్సులు పొందాలి

**– బీఎస్ఎమ్.వలీ**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలోని దుకాణములు, వాణిజ్య, వ్యాపార, సంస్థలు, మోటార్ రవాణా వాహన యాజమాన్యాలు, భవన, ఇతర నిర్మాణ సంస్థలు, కాంట్రాక్టు లేబర్ ని వినియోగించే కాంట్రాక్టర్లు, ప్రధాన ఎంప్లాయర్లు అంతర్రాష్ట్ర వలస కార్మికులను వినియోగించే సంస్థలు యజమానులు విధిగా కార్మిక చట్టాల కింద ఫిబ్రవరి నెల 29వ తేదీ లోపు ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ చట్టం 2015 కింద రిజిస్ట్రేషన్ చేసుకుని రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొంది ఉండాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బి.యస్.యం. వల్లి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక కార్మిక శాఖ కార్యాలయంలో దచాంబర్ ఆఫ్ కామర్స్, వివిధ వ్యాపార సంఘాల ప్రతినిధులు యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ బి.యస్.యం. వల్లి మాట్లాడుతూ, ఆంధ్ర ప్రదేశ్ దుకాణములు మరియు సంస్థల చట్టం, 1988, బిల్డింగ్ మరియు ఇతర నిర్మాణ వర్కర్స్ యాక్ట్, 1996 , కాంట్రాక్టు లేబర్ ఆక్ట్,1970 , పేమెంట్ ఆఫ్ గ్రాట్యుటీ ఆక్ట్, 1972 , మోటార్ రవాణా వర్కర్స్ ఆక్ట్, 1961 , బీడీ అండ్ సిగార్ వర్కర్స్ ఆక్ట్, 1966 ఇంటర్ స్టేట్ మైగ్రెంట్ వర్కర్స్ ఆక్ట్, 1979 కి లోబడి రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉందన్నారు . ఆయా సంస్థలన్నీ విడి విడిగా కాకుండా ఇంటిగ్రేటెడ్ రిజిస్ట్రేషన్ ఆక్ట్, 2015 క్రింద కార్మిక చట్టలన్నిటికీ ఒకే రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ / లైసెన్సు పొందే వెసులుబాటు ఉన్నదని వలీ తెలిపారు. ఇది వరకే కార్మిక చట్టాల క్రింద రిజిస్ట్రేషన్ చేసుకున్న సంస్థలు వాటి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లను రెన్యువల్ చేసుకోవాలని కూడా ఈ సందర్భంగా ఆయన కోరారు. ఫిబ్రవరి నెల 29 వ తేదీలోపు ఈ విధముగా రిజిస్ట్రేషన్ చేసుకొవాలని, ఒక ఈలోగా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందకపోతే చట్టపరమైన చర్యలకు గురి అవుతారని తెలియ చేశారు. ఈ సమావేశములో రాజమహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వివిధ వ్యాపార సంస్థల ప్రతినిధులు, యజమానులు, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా జడ్జి వాసంతి



**పిఠాపురం, మేజర్ న్యూస్ :**ప్రభుత్వ బిసి బాలికల సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ ను 12వ అదనపు జిల్లా జడ్జి ఏ వాసంతి శనివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్లో నివాసం ఉంటున్న విద్యార్థులను విద్యా ప్రమాణాలు, భోజన ఏర్పాట్లు, హాస్టల్ పరిసరాల స్థితిగతులపై ఆరా తీశారు. రోజువారి విద్యార్థులు చదువు తీరుపై ఉపాధ్యాయులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి కుటుంబ సభ్యులకు పేరు ప్రఖ్యా తలు వచ్చే విధంగా మెలగాలని సూచించారు. విద్యార్థులు తినే ఆహార పదార్థాలను రిశీలించారు. హాస్టల్ పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిం చాలని హాస్టల్ వార్డెన్‌కు సూచించారు. కార్యక్రమంలో న్యాయవాది ఎస్.కె అబ్రహర్ష, హాస్టల్ వార్డెన్ లతా మోహన్ కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## నవోదయా విద్యాలయాన్ని సందర్శించిన సీనియర్ సివిల్ జడ్జ్ కె.ప్రత్యూష కుమారి



పెద్దాపురం, మేజర్ న్యూస్ : శనివారం పెద్దాపురంలోని జవహర్ నవోదయ విద్యాలయాన్ని శనివారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలు, శిక్షణా ప్రణాళిక తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సందర్శన సమయంలో పాఠశాల ఆవరణ, ఆట స్థలం, టాయ్ లెట్స్, డార్మిటరీలు, భోజనశాల, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహారం యొక్క రుచిని ప్రత్యూష కుమారి పరిశీలించారు.

## 26వ వార్డ్ కౌన్సిలర్ నక్క లలితకు నివాళులర్పించిన చిన్నయ్య దొర



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** 26వ వార్డ్ కౌన్సిలర్ నక్క లలిత మృతిచెందిన కారణంగా ఆమె కుటుంబ సభ్యులను రాష్ట్ర మాజీ మున్సిపల్ కౌన్సిల్ ఛాంబర్ అధ్యక్షులు గోరకపూడి చిన్నయ్య దొర శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా నక్కా లలితా చిత్రపటం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబంతో కొంత సమయం గడిపి కుటుంబాలకు ధైర్యాన్ని చెప్పారు. ఈ కార్యక్రమంలో మృతురాలు భర్త నక్క శ్రీనివాసరావు ఆయన సోదరుడు నక్క జానకి రామయ్య వైసీపీ నాయకులు వీరితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

సూర్య
తూర్పుగోదావరి
ఆదివారం
4 ఫిబ్రవరి 2024


## పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఈఆర్ఓ వెంకటరావు

– సౌకర్యాలపై ఆరా



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ నియోజకవర్గ ఈఆర్ఓ, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు శనివారం పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. పోలీస్ లైన్ ఆవరణలోని 14, 15,16 పోలింగ్ స్టేషన్లకు వెళ్లిన ఆయన అక్కడి సదుపాయాలను ఆరా తీశారు. ఆయా పోలింగ్ స్టేషన్లలో సౌకర్యాలు, సమస్యల గురించి ఎన్నికల సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సౌకర్యాల కొరకు, సదుపాయాల కల్పనకు సంబంధించి ఏమైనా అవసరాలు ఉంటే వెంటనే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలపై ఆయన అధికారులకు సూచనలు ఇచ్చారు. ఆయన వెంట ఏఈఆర్వో లు దొర, సీతాపతిరావు, మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

## తహసీల్దార్ రమణయ్య హత్య సంఘటనను ఖండించిన కలెక్టర్ కే.మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్



**రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ :** విశాఖ జిల్లా కొమ్మాదిలో విశాఖపట్నం రూరల్ తహసీల్దార్ రమణయ్య హత్య సంఘటన ను జిల్లా కలెక్టర్ కే. మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ తదితరులు శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు . శనివారం సాయంత్రం కలెక్టరేట్ లో రమణయ్య మృతికి రెండు నిముషాలు మౌనం పాటించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్.. తేజ్ భరత్, డి ఆర్వో జి. నరసింహులు, కే ఆర్ ఆర్ సి ఎస్ డి టి కృష్ణ నాయక్, జిల్లా రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షులు జి. బాబీరాజు, కార్యదర్శి ఎమ్ కే ప్రసాద్ , రాజమండ్రి డివిజన్ అధ్యక్షులు సిహెచ్. సురేష్ బాబు , తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పై దాడులను, హత్యలను ఖండిస్తున్నట్లు సంఘ నాయకులు పేర్కొన్నారు. దోషులను సాధ్యమైనంత త్వరగా అరెస్ట్ చేసి, శిక్షించాలని డిమాండ్ చేశారు.

# గిరిజన హక్కులు, పేద ప్రజల సంక్షేమం కోసం పోరాడేది ఎర్రజెండా మాత్రమే

– గిరిజనుల హక్కులను కాలరాస్తున్న బిజెపికి మిత్రులుగా ఉన్న వైసీపీ,టిడిపి, జనసేనలని ఎండగట్టండి
– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వరరావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గిరిజనుల హక్కులు కాలరాస్తున్న కేంద్ర బీజేపీకి మిత్రులుగా ఉన్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను ప్రజలు ఎండగట్టాలని, గిరిజనుల హక్కుల కోసం, పేద ప్రజలు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం,వారి సంక్షేమం కోసం నిలబడి పోరాడేదిఒక్క ఎర్రజెండా మాత్రమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని చికిలింత పంచాయతీ దుర్గానగరం గ్రామంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పొత్తూరు సత్యనారాయణ అధ్యక్షతన శనివారం సిపిఎం మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది.,ఈ సమావేశానికి రాష్ట్ర కార్యదర్శి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ,దేశంలో మోడీ ప్రభుత్వం సామాన్య,పేద ప్రజలపై,కార్మికులపై మోయలేని భారాలు వేసి వారి నడ్డి విరుస్తుందని, కార్పొరేట్లకు కోట్ల రూపాయలు దారా దత్తం చేస్తుందని విమర్శించారు.ఇటీవల బీజేపీ ప్రభుత్వం, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారాం ప్రవేశపెట్టిన చివరి బడ్జెట్ కూడా కార్పొరేట్ల వికాసం గానే ఉందని విమర్శించారు.రెండు నెలల్లో ఎన్నికల నేపథ్యంలో కూడా మోడీ ప్రభుత్వం కార్పొరేట్లవైపే చూసిందని, కార్పొరేట్ శక్తులకు ట్యాక్స్ రాయితీని కొనసాగించడంలో ప్రత్యేక శక్తి చూపిందన్నారు., ధనికులను మరింత ధనవంతులను చేసి సామాన్య పేద ప్రజలను మరింత పేదలుగా మార్చే దిశగా సాగిందన్నారు., కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు తీవ్ర నిరాశ మిగిలిందన్నారు. వ్యవసాయం, ఉపాధి,విద్యా రంగం,గిరిజన ప్రాంత అభివృద్ధికి బడ్జెట్లో ఒరిగిందేమీ లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రశ్నించాల్సిన అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన కూడా బిజెపి పంచన చేరి కేంద్ర బీజేపీ కి వత్తాసు పలకడం సరికాదన్నారు.,ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి, గిరిజనులు పేద ప్రజలు సమస్యలు పరిష్కారానికి నిరంతరం పోరాడుతున్న సిపిఎం ను ప్రజలు ఆదరించాలని కోరారు. సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు మాట్లాడుతూ, బిజెపి ఎన్నికల బడ్జెట్ అని ప్రజల సంక్షేమ బడ్జెట్ కాదన్నారు. ఈ బడ్జెట్ ఆదివాసీలకు, పేద ప్రజలకు,కార్మికులకు తీవ్ర నిరాశను మిగిల్చిందన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి ఎటువంటి పరిష్కారం చూపక పోవడం చాలా అన్యాయం అన్నారు, ఆదివాసీలకు బడ్జెట్ కేటాయింపులు తగ్గించి, గిరిజనుల సంక్షేమానికి, గిరిజన ప్రాంత అభివృద్ధికి తూట్లు పొడిచారన్నారు. ఏజెన్సీ ప్రాంతానికి తీవ్ర ద్రోహం చేసిన కేంద్ర ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న వైసిపి టిడిపి జనసేన పార్టీ నేతలను గ్రామాల నిలదీయాలని ప్రజల కోసం నిరంతరం పోరాడుతున్న సిపిఎం కు, గిరిజనలు,పేద ప్రజలు, కార్మికులు అండగా నిలవాలని పిలుపునిచ్చారు., ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు కొండ్ల సూరిబాబు,కుంజం జగన్నాథం,రామరాజు, బాబురావు,కె అప్పలరాజు, పాండవుల సత్యనారాయణ, ఎస్ లోవరెడ్డి,పెద్ద సంఖ్యలో పార్టీ సభ్యులు వున్నారు.

## తాసిల్దార్‌కు ఆత్మీయ వీడ్కోలు సన్మానం



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్:** ఏలేశ్వరం తాసిల్దార్గా పనిచేసిన జి చిన్నారావు ఎన్నికల ప్రక్రియ బదిలీలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లాకు బదిలీపై వెళ్లడంతో ఆయనను కార్యాలయం సిబ్బంది శనివారం ఆత్మీయ వీడ్కోలు సన్మానం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఓ అవసరాల కిషోర్ మాట్లాడుతూ ఏలేశ్వరం తాసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టినది తక్కువ కాలంలోనే సిబ్బంది, నాయకులు, ప్రజల అభిమానాన్ని పొందెరన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో అలుపెరగని పోరాటం చేసేవారు అన్నారు. ఆయన దగ్గర పనిచేసే సిబ్బందికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూ వెన్ను తట్టి ప్రోత్సహించేవారున్నారు. తాసిల్దార్ జి చిన్నారావు మాట్లాడుతూ ఇక్కడ ప్రజలతో తనకు తీరని అనుబంధం ఏర్పడిందన్నారు. సిబ్బంది అందించిన సహకారం వల్లే తక్కువ కాలంలో ఎక్కువ పని చేసినట్లు అయిందన్నారు. అనంతరం ఆయనను వీఆర్వోలు,కార్యాలయంసిబ్బంది పూలమాలవేసి సన్మానించారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సన్యాసినాయుడు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని రాజవొమ్మంగి స్టేషన్ పరిధిలోని పోలింగ్ స్టేషన్లను స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ సన్యాసినాయుడు శనివారం పరిశీలించారు.లాగరాయి, కింద్ర , తాళ్లపాలెం, ఎం.మర్రిపాలెం, బడదనాంపల్లి,రాజవొమ్మంగి, అనంతగిరి గ్రామాల్లో గల పోలింగ్ స్టేషన్ల ను పరిశీలించటం జరిగింది. త్రాగునీరు, ఎలక్ట్రిసిటీ , బౌండ్రి వాల్, రోడ్లు , మొబైల్ నెట్వర్క్ తదితర వాటిపై పరిశీంచారు. అలానే సమస్యాత్మకగ్రామలు గుర్తించారు. రానున్నఎన్నికలకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. సీఐ వెంట స్థానిక ఎస్సై ఎస్ వెంకయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు






**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ యమ్.ఎస్. జనరల్ సర్జన్ డాక్టర్ ఆర్.ప్రదీపిక చే కళాశాల విద్యార్థినులకు క్యాన్సర్ మీద అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జి. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డా॥ బి.యి.వి.యల్ నాయుడు మాట్లాడుతూ ప్రపంచంలో ధనిక, బీద అనే బేధం లేకుండా పట్టిపీడిస్తున్న మహమ్మారి క్యాన్సర్ అని అన్నారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాల ద్వారా జాగ్రత్తలు తీసుకుని క్యాన్సర్‌ని నివారించవచ్చని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ డా॥ ఆర్. ప్రదీపిక కళాశాల విద్యార్థినులకు సెల్ఫ్ ఎక్జామినేషన్ ద్వారా ఛాతి క్యాన్సర్‌ని మొదటి దశలోనే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. మన ఆహారపు అలవాట్లు తీసుకునే జాగ్రత్తల ద్వారా క్యాన్సర్‌ని నివారించవచ్చు అని అన్నారు. ఆ అవగాహన కార్యక్రమంలో సెల్ఫ్ ఎక్జామినేషన్ ఎలా చేయాలి అని దశలలో వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ క్యాన్సర్‌ని జయించాలంటే ఎటువంటి సిగ్గు పడకుండా హాస్పిటల్‌ను సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివరించిన సెల్ఫ్ ఎక్జామినేషన్ ద్వారా క్యాన్సర్‌ని గుర్తించి అధిగమించవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, కె.వి.కె.ఆర్.వంశీ, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎన్.సత్యవతి, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు మరియు అధిక సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

## 4న రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట ఉండూరు రైల్వే గేటు వద్ద గల ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులో గుణ్ణం చంద్రమౌళి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈనెల 4న రాష్ట్ర స్థాయి ఎడ్ల పరుగు పోటీలు నిర్వహిస్తున్నట్లు శ్రీ కుమారరామ భీమేశ్వర ఎడ్ల పరుగు పోటీల కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ పశు సంపదను కాపాడెందుకు,రైతులను ఉత్సాహ పరిచేందుకు ఎడ్ల పరుగు ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగిందని, జూనియర్, సీనియర్ విభాగాల్లో జరిగే పోటీలను ఆదివారం ఉదయం ఏడు గంటల నుండి ప్రారంభించడం జరుగుతుందన్నారు.సీనియర్ విభాగంలో కిలోమీటర్లు,జూనియర్ విభాగంలో పదిహేను వందల మీటర్లు ఎడ్లు దూరం వెళ్లి రావాల్సి ఉంటుందన్నారు.ఈ ప్రదర్శనలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుండి సీనియర్,జూనియర్ విభాగానికి సంబంధించి సుమారు 50 జతల ఎడ్లు పాల్గొనడమే జరుగుతుందని,విజేతలకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు షీల్డ్ లను అందజేయనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నిర్వాహకులు కొండపల్లి శ్రీను,కాటూరి జానకీ రామ్,పైన్ని గౌరీ చంద్,పైన్ని చిట్టియ్య, రామకృష్ణ, బిక్కిన రంగ నాయకులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనుల ఒత్తిడిలో కూడా... జగన్ సభకు జనం జేజేలు...




వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : వ్యవసాయ పనులు ఒత్తిడిలో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,సభకు కనీవినీ ఎరుగని రీతిలో ప్రజలు, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లారు. శనివారం, వరరామచంద్రాపురం, మండల కేంద్రం నుండి చిన్నా! పెద్దా!బీదా,ధనికులు, కార్మికులు, కర్షకులు,అనే తేడాలేకుండా జగన్మోహన్ రెడ్డి, సభకు బస్ ల్లో జనం పోటెత్తారు. పనులసమయం కధా! భారీ బహిరంగ సభకు జనం వస్తారా!లేదాని నాయకులు ఆలోచనలో(సందిగ్ధంలో)పడ్డారు.కానీ ఎవ్వరూ ఊహించనిరీతిలో ఉదయం (6)ఆరు గంటల నుండే జెండాలు చేతపట్టి బస్ ల కోసం ఎదురు చూడసాగారు.జన నాయకుడిని చూసేందుకు. ప్రసంఘం వినేందుకు,ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,మళ్లీ రావాలని జనం ఉవిల్లుగుతూ కదులుతున్న తీరుచూస్తే!జగన్మోహన్ రెడ్డి, కోసం జనం పడే తపన ఇట్టే అర్థమౌతుంది.సంక్షేమపథకాలను కరెక్టుగా ఇవ్వడంతో ప్రజలు జే..జేలు పలుకుతున్నారు.ఇంటి వద్దకే పాలన,1ఫస్టు తారీకున పెన్షన్,ఇంటివాకిటబియ్యం, బియ్యంతో పాటు చెక్కర,కందిపప్పు,విలేజ్ క్లినిక్ లు, సచివాలయంలో,చకా చకా పనులు,ఒకటెంటీ అన్నీపేదలకు అందుబాటులో అభివృద్ధి,సంక్షేమం ఎక్కడా ఇబ్బంది లేకుండా ఐదేళ్లు పూర్తి చేసుకోని,మళ్లీ ఆశీర్వదించండి! ఆలోచన చేయండి!మీరే నాకు సర్వసం,నాకు ప్రజలే దేవుళ్ళు,ఏ పార్టీలతో నాకు పొత్తులు లేవు!ప్రజలతోనే నాకు పొత్తులు,అదే నినాధం, ఒకటే మాట,ఒకటే బాట,ఏది ఏమైనా వరరామచంద్రాపురం మండల కేంద్రం నుండి భారీగా శంఖారావం సభకు తరలి వెళ్లారు.ఆదే స్పీడ్,అదే ఉత్సాహం,ఎన్నికల్లో ఇదే కంటిన్యూ అవుతుందా చూడాలి.ఇదే “సిద్ధం” శంఖారావం బహిరంగసభపై వరరామచంద్రాపురం మండల పరిధిలోని డివిజన్ ఎస్.టి.ఎస్.సి.కమిషన్ సభ్యులు చిక్కాల బాలకృష్ణ(బాలు)ను,మేజర్ న్యూస్ ప్రశ్నించగా మాకుపోటీనే లేదు గెలుపుచాలా ఈజీ. రంపచోడవరం నియోజకవర్గంలో భారీ విజయం నమోదు చేస్తాం.రాష్ట్రంలో ప్రభంజనం సృష్టిస్తాం.175/175 గెలుపే మాలక్ష్యం.

## ఆరుబయట అంగన్వాడీ సెంటర్



**వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ :** చదువుకు బంగ్లా “ఐనా” బయటైనా ! బోధించే విధానం ముఖ్యం, రేఖపల్లి అంగన్వాడీ సెంటర్ కు నిలువ నీడనిచ్చే కనీసం సింగిల్ రూమ్ కూడా లేదు కానీ,పిల్లల్లో విజ్ఞానం ఉంది,క్రమశిక్షణ ఉంది,అవవాహన తెలియని పిల్లలైనా! పిడుగులే!ఎంతో నిశ్శబ్దంగా కూర్చొని చదుతూ!ఆడుతూ, పాడుతూ, చదవుతూ, ఆదర్శంగా నిలిచారు.పిల్లల కోసం,విద్యా బోధనకు అంగన్వాడీ సెంటర్ నిర్మించాలని కోరుకుందాం.అంగన్వాడీ స్కూల్ ల్లో విద్యే భవిష్యత్ కి, పునాదులని చాటి చెపుదాం.

## శృంగార వల్లభ స్వామి క్షేత్రం.. ఆధ్యాత్మిక శోభితం

– తొలి తిరుపతికి పొటెత్తిన భక్త జనం



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామి వారి దివ్య క్షేత్రం ఆధ్యాత్మిక శోభతో శోభిల్లింది. శనివారం వేలాది సంఖ్యలో తొలి తిరుపతికి భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఇఓ మరియు జిల్లా దేవదాయ శాఖ అధికారి పులి నారాయణమూర్తి, దేవస్థాన ఛైర్మన్ కర్రి జగదీష్‌లు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ. 1,88,570/-, అన్నదాన విరాళాల ద్వారా రూ. 62,285/-లు, కేశఖండన ద్వారా రూ. 2,800/- వెరశి రూ. 3,02,286/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి గోపాలాచార్యులు, ఎంపిటిసి కుంచె బుచ్చిరాజు, దేవస్థాన కమిటి సభ్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్చంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలి..

– ఐ.టీ.డీ.ఏ. పీ.వోకు సి.పి.ఎం, నాయకులు ప్రజా ప్రతినిధులు వినతిపత్రం అందజేత



**వి.ఆర్. పురం, మేజర్ న్యూస్ :** మండలంలోని గత 2023 ఏడాది భారీ వర్షాలు వరదలు కారణంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి రోడ్లు అధ్వానంగా మారాయని ఏ గ్రామానికి వెళ్లిన రోడ్లు గోతులు దర్శనం ఇస్తున్నాయని,రోడ్ల నిర్మాణానికి తక్షణమే నిధులను మంజూరు చేయాలని కోరుతూ చింతూరు ఐ.టి.డి.ఏ. పి.ఓ, కావూరి చైతన్యకు, వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్నిసమర్పించారు. శనివారం వరరామచంద్రాపురం,మండల సి.పి.ఎం.పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, వినతి పత్రాన్ని, అందజేశారు. అదేవిధంగా మండలంలోని నెలకొనిఉన్న పలు సమస్యలు పి.ఓ.కు నాయకులు వివరించారు. మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా మండల ప్రజలు ఆరాధిస్తున్న, శ్రీరామగిరి గ్రామంలో కొలువై ఉన్న శ్రీరామగిరి రోడ్డు సౌకర్యం, శాశ్విత మంచినీటి సమస్య తలెత్తకుండా శాశ్వత మార్గం చూపి నిరంతరాయంగా మంచినీరు సరపరాకు చర్యలు తీసుకోవాలని కోరారు. పై సమస్యలు పరిష్కారానికి పిఓ కావూరి చైతన్య, సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వివరించారు.వినతి పత్రం అందచేసినవారిలోవరరామచంద్రాపురం, మండలప్రజాపరిషత్ అధ్యక్షురాలు కారం లక్ష్మి, సర్పంచ్ లు పూనెం సరోజినీ,వెట్టి లక్ష్మి, పులి సంతోష్ కుమార్,సవలం మారయ్య, కారం బుచ్చమ్మ, సి.పి.ఎం.పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పూనెం సత్యనారయణ, సి.పి.ఎం.పార్టీ మండలకార్యదర్శి సోయం చిన్నబాబు,నాయకులు గుండెపూడి లక్ష్మణరావు,వడ్లాది రమేశ్,హాజరయ్యారు.

## ఒకేషనల్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు



**ఏలేశ్వరం,మేజర్‌న్యూస్:**ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ను ఒకేషనల్ కోర్సులో ( ఆటోమోటివ్ ట్రేడ్) శిక్షణలో భాగంగా ఒకేషనల్ ఉపాధ్యాయుడు బి మహేష్ పర్యవేక్షణలో బుధవారం పారిశ్రామిక సందర్శనలో భాగంగా ఆర్టీసీ డిపో ను సందర్శించి అక్కడ గ్యారేజ్‌లో బస్సు విడి భాగాలు , వివిధ అంశాలపై అక్కడ వర్క్ షాప్‌లో గల నిపుణులతో మాట్లాడి అవగాహన చేసుకున్నారు. ఇందులో భాగంగా శనివారం ఉపాధ్యా యుడు డిశివాజీ(అగ్రికల్చర్ ట్రేడ్) శిక్షణలో రైస్ మిల్లులను విద్యార్థులు సందర్శించారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జ్ ప్రధానోపా ధ్యాయులు వెన్న శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు ఎం చిన్నిబాబు, మువ్వల లొవ ప్రసాద్, వి శ్రీరామ్,జే ఏసుబాబు తదితరులున్నారు.

## మహారాణి సత్రం ధర్మకర్త మండలి సభ్యుల కొరకు ధరఖాస్తుల ఆహ్వానం



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో గల శ్రీ రాణి వత్సవాయి బుచ్చి సీతాయమ్మ సత్రం నకు దేవదాయ ధర్మదాయ శాఖ చట్టం అనుసరించబడి ధర్మకర్తల మండలి నియామకం కొరకు ఆశక్తి గల అభ్యర్థులు ధర్మకర్తగా నియామకం కొరకు ధరఖాస్తులు ఆహ్వానించడం జరిగిందని మహారాణి సత్రం కార్యనిర్వాహణాధికారి కాట్నం జగన్మోహన శ్రీనివాస్ ఒక ప్రకటనలో భాగంగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ఈ నోటీసు ప్రచురించిన తేది నుండి 20 రోజుల అనంతరం కమీషనర్ వారి సూచనల మేరకు 20 రోజుల లోపు దేవదాయ ధర్మదాయ శాఖ చట్టం 30/1987 నందు గల 17(3) పరిచ్ఛేదనం నందు గల నిబంధనలతో పేర్కొనబడిన నమూనా ఫారం-2 ద్వారా దేవదాయ ధర్మదాయ శాఖ ఉప కమీషనర్ కార్యాలయం, కాకినాడనకు ది.2-2-2024 మేరకు దేవదాయ ధర్మదాయ శాఖ ఉప కమీషనర్‌కు ధరఖాస్తులు అందజేయవలెనని ఆయన తెలిపారు. కావున ఆశక్తి గల సభ్యులు ధరఖాస్తు చేసుకోవలసినదిగా ఆయన సూచించారు.

## ఏలేశ్వరం తాసిల్దార్‌గా రంగారావు



**ఏలేశ్వరం, మేజర్ న్యూస్:**మండల తాసిల్దార్‌గా వైరంగారావు శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో భాగంగా నూజివీడు కలెక్టరేట్ నుండి బదిలీపై ఏలేశ్వరం వచ్చినట్లు ఆయన తెలిపారు. అర్జీదారులు ఫిర్యాదుదారులు దళారులను నమ్మకుండా నేరుగా కార్యాలయంలో తన వద్దకు రావాలని ఆయన తెలిపారు. మండలంలోని ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా అన్నారు. నాయకులు, సిబ్బంది సహకారంతో సూచనలు సలహాలతో ముందుకు వెళ్తున్నారు. స్థానిక ఎస్సై జి సతీష్ నూతన తాసిల్దార్ మర్యాద పూర్వకంగా కలిసే అభినందించారు.

# హెల్త్ అసిస్టెంట్ చిట్టిబాబు గుండెపోటుతో మృతి



సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట మున్సిపల్ కార్యాలయంలో ప్రజారోగ్య శాఖలో హెల్త్ అసిస్టెంట్ గా అవుట్ సోర్సింగ్ లో పని చేస్తున్న పొడుగు చిట్టిబాబు(49) శనివారం సాయంత్రం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. కుటుంబీకులు, అధికారుల వివరాలు ప్రకారం మున్సిపాలిటీలో పారిశుధ్య విభాగంలో సానిటరీ ఇంచార్జి ఇన్స్పెక్టర్ కు సహాయకుడిగా విధులు నిర్వర్తిస్తున్న చిట్టిబాబు విధులు నిర్వర్తించి 3గంటల సమయంలో ఇంటికి వచ్చి భోజనం చేస్తుండగా ఒక్కసారిగా గుండెపోటుకు గురయ్యాడు. దానితో కుటుంబీకులు స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆయన మృతిచెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు. చిట్టిబాబు గతంలో 4వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పదవిని నిర్వర్తించారు. తదుపరి స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగిగా పని చేస్తున్నారు. ఈయన అకాల మృతికి మున్సిపల్ కమిషనర్ జె రామారావు, ఇంచార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది, దిగ్భ్రాంతికి గురయ్యారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చిట్టిబాబు మృత దేహానికి నివాళులు అర్పించారు. కాగా ఆయన మృతికి మున్సిపాలిటీ పరిధి లోని పలువురు కౌన్సిలర్ లు, పార్టీల నాయకులు సంతాపం తెలిపారు.

## నవరత్నాల ఇళ్ల లబ్దిదారులకు సచివాలయాలలో ఉచితంగా రిజిస్ట్రేషన్లు



పెద్దాపురం, మేజర్ న్యూస్ : నవరత్నాలలో అందరికి ఇళ్ళు పథకంలో భాగంగా ప్రభుత్వం అర్హులైన పేదలందరికి ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడం జరిగిందని, దానిలో భాగంగా పెద్దాపురం పురపాలక సంఘ పరిధిలో గల సచివాలయాలలో ఉచితంగా రిజిస్ట్రేషన్లు త్వరలో చేయడం జరుగుతుందని, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ పెద్దాపురం పట్టణంలో సుమారు 2,511మంది లబ్దిదారులకు జగనన్న లేఅవుట్‌లలో ఇళ్ళ స్థలాలు ఇవ్వడం జరిగిందని, ఈ లబ్దిదారులకు సచివాలయాల పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్లు నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. పెద్దాపురం సూరంపాలెం లేఅవుట్‌లో సర్వే నెంబర్లు 65సి, 66సి, 69సి లలో 51 ఎకరాలలో 2,056 మందికి, ఫేజ్-2 లో సర్వే నెం.202(బి)లో య.5.75 సెంట్లులో 242 మందికి, సర్వే నెం.207/9 లో 6 ఎకరాలలో 212 మందికి సంబంధించిన లబ్దిదారులకు ఆయా సచివాలయాలలో రిజిస్ట్రేషన్లు ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు. నవరత్నాలలో ఇళ్ళ లబ్దిదారులకు వలంటీర్ల ద్వారా సమాచారం తెలియజేసి, రిజిస్ట్రేషన్లు నిర్వహించబడునని, కావున లబ్దిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.